రాగం :　　　　　　తాళం :　　　　　　గానం :

రచన : ఎం. కె. రాము　　　　　　సంగీతం : కె. రామాచారి

# 81. అన్ని

ప ॥ అన్నీ మనకోసమే అంతా అపురూపమే

గాలీ వెలుతురు నింగీ నేల పూలూ పళ్ళు చెట్టూ చేమ

అన్నీ మనకోసమే అంతా అపురూపమే ॥ అన్ని ॥

చ ॥ 1 రంగురంగుల పూలు రివ్వున ఎగిరే గువ్వలు

మిలమిల మెరిసే తారలు మనసుకు ఎంతో ముచ్చటలు

పచ్చపచ్చని చెట్లు పరుగులు తీసే పశువులు

గలగలపారే ఏరులు కనులకెంతో కేరింతలు ॥ అన్ని ॥

చ ॥ 2 గుబురు గుబురు పొదరిళ్ళు ఏడురంగుల హరివిల్లు

కోయిల గొంతున సరిగమలు కొత్తకొత్త సంగతులు

ప్రకృతిలోని ప్రతి దృశ్యం మనిషికి మంచి నేస్తం

పరిసరాలను ప్రేమించాలి ప్రగతికోసం కాపాడాలి ॥ అన్ని ॥